**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.10-01-2022.**

# చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులు అరెస్టు

**వారి వద్ద నుండి రూ.4,22,000 /-విలువైన చోరీసొత్తు స్వాధీనం.**

ఈ మధ్యకాలంలో విజయవాడ నగరంలో ఒంటరిగా వెళుతున్న మహిళలను టార్గెట్ చేసుకుని చైన్‌స్నాచింగ్‌లు జరుగుతున్నాయి. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు నేరాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. చైన్‌స్నాచింగ్ చేయు నిందితులను పట్టుకోవడానికి ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన్ రాజు,ఐ.పి.ఎస్., గారి పర్యవేక్షణలో ఈస్ట్ డివిజన్ ఎ.సి.పి. శ్రీ విజయ పాల్ గారు, గన్నవరం ఇన్స్‌పెక్టర్ శ్రీ కె.శివాజి గారు వారి సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలలో బాగంగా వారికి రాబడిన సమాచారం మేరకు ది.09.01.2022 న గన్నవరం సెయింట్ జోన్స్ స్కూల్ వద్ద ఇద్దరు వ్యక్తులు సుజికీ యాక్సిస్ బండిపై అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది.

నిందితుల వివరములు:

1. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలంకు చెందిన షేక్ నాగుల్ మీరా (24)
2. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలంకు చెందిన పోలే రత్న రాజు (20)

నిందితులు ఇద్దరు స్నేహితులు, వీరు సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న వారివద్ద నుండి చైన్ స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. వీరు కృష్ణాజిల్లా మరియు విజయవాడ నగరంలో స్నాచింగ్‌లు చేయాలని నిచ్చయించుకుని, వారు సుజికీ యాక్సిస్ బండిపై మొదటగా గత సంవత్సరం నవంబర్ నెలలో కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ ఆర్.టి.సి బస్టాండ్ సమీపంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలోని 24 గ్రాముల గొలుసును లాక్కొని పారిపోయినారు. తరువాత అదేరోజు గన్నవరం సెయింట్ జోన్స్ స్కూల్ వద్ద నడుచుకుంటు వెళుతున్న మహిళ వద్ద నుండి 48 గ్రాముల బంగారపు గోలుసును స్నాచింగ్ చేసినారు. నాలుగు రోజుల తరువాత గన్నవరం కేసరపల్లి మెయిన్ రోడ్డు సమీపంలో ఒంటరిగా వెళుతున్న మహిళ వద్ద నుండి సుమారు 12 గ్రాముల బంగారు గొలుసు, డిసెంబరు నెలలో భవానిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంక్ సెంటర్ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళ వద్ద నుండి 40 గ్రాముల బంగారపు గొలుసును స్నాచింగ్ చేసి పారిపోయినారు ఈ విధంగా వీరు గన్నవరం శ్రీనగర్ కాలనీలో 32 గ్రాములు బంగారపు గొలుసు స్నాచింగ్ మరియు పటమట పోస్టల్ కాలనీలో 32 గ్రాములు బంగారపు గొలుసు స్నాచింగ్ చేసినారు.

నిందితులు గత రెండు నెలల కాలంలో మొత్తం విజయవాడ నగరం మరియు కృష్ణాజిల్లాలలో కలిపి ఆరు నేరాలను చేసి ఆ చోరి సొత్తును ది.09.01.2022న అమ్ముకుని జాల్సలు చేద్దామనే ఉద్ధేశంతో గన్నవరం సెయింట్ జోన్స్ స్కూల్ వద్ద ఇద్దరు వ్యక్తులు సుజికీ యాక్సిస్ బండిపై వెళుతున్న నిందితులను పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించగా నిందితులు ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళలను టార్గెట్ చేసుకుని చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు అంగీకరించినారు. నిందితుల వద్ద నుండి చోరీసొత్తు సుమారు రూ.4,22,000/- విలువైన 188 గ్రాముల బంగారం మరియు నేరాలు చేయడానికి ఉపయోగించు బండిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడ మైనది.

నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ డివిజన్ ఎ.సి.పి. శ్రీ విజయ పాల్ గారు, గన్నవరం ఇన్స్‌పెక్టర్ శ్రీ కె.శివాజి గారు, క్రైమ్ ఎస్.ఐ. ఫ్రాన్సిస్ మరియు వారి సిబ్బందిని నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

-- xx --